క్లుప్తంగా

హనిమి రెడ్డిని కలిసిన షేక్ మహబూబ్



హనిమిరెడ్డిని సత్కరిస్తున్న రాష్ట్రమైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్

అద్దంకి రూరల్: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త పానెం చిన హనిమిరెడ్డిని బుధ వారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. హనిమిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఆకాక్షించారు. స్థానిక మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థానం



ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తున్న విద్యార్థినులు

చీరాల టౌన్: చిన్నతనం నుంచే క్రమశిక్షణతో, చదువుపై ఇష్టంతో ప్రణాళికాబద్ధంగా చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేరాల ఏఆర్ హెచ్ఎం హైస్కూల్ హెచ్ఎం బి.సాల్మన్‌రాజ్ సూచించారు. బుధవారం పేరాల హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలుతో పాటుగా హైస్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకుహాజరయ్యే విద్యార్థులు చక్కగా చదువుకోవాలని ఒత్తిడి లేకుండా చదవడం వలన పరీక్షలు బాగా రాయగలరని మంచి మార్కులు సాధిస్తారన్నారు.

రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి

చినగంజాం: రాష్ట్రంలో రైతుల సమస్యలపై వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అన్నారు. మండలంలోని పెదగంజాంలో బుధవారం 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో సబ్ స్టేషన్ అడ్వయిజరీ కమిటీ సమావేశం విద్యుత్ ఏఈ గణనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలను స్థాపించి వాటి ద్వారా అన్ని రకాల వసతులను కల్పించటం గొప్ప విషయమని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విన్నూత్నమైన పథకాలను అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. ఏఈ మాట్లాడుతూ కమిటీ సమావేశం ముఖ్య ఉద్దేశం రైతులకు నాణ్యమైన 9 గంటల విద్యుత్ రైతులకు ఇచ్చే విషయం, రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం అన్నారు. ఎంపీటీసీ యల్లావుల తిరుపతిరావు, వ్యవసాయాధికారి బి. భాస్కరరావు పాల్గొన్నారు.

మేము సిద్ధం.. బూత్ సిద్ధం



సంతమాగులూరులో మేము సిద్ధం అంటుతున్న బూత్ కమిటీ సభ్యులు

సంతమాగులూరు (అద్దంకి): మేము సిద్ధం.. బూత్ సిద్ధం కార్యక్రమాన్ని సంతమాగులూరు మండల వైఎస్సార్ సీపీ నాయకుడు కైపు మహేశ్ రెడ్డి బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పలు గ్రామాల్లో ఇదే కార్యక్రమాన్ని బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించారు. మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ మరో నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయన్నారు. దాని కోసం బూత్ కమిటీ సభ్యులతో తాము సిద్ధం.. బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి బూత్ కమిటీ సభ్యుడు వైఎస్సార్ సీపీ విజయం కోసం పనిచేయాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు వచ్చినా తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. వలంటీర్లు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

82 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

చినగంజాం: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు బుధవారం పట్టుకున్నారు. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం మండలంలోని కడవకుదురు ఇంకొల్లు రోడ్డులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో పౌరసరఫరాల శాఖ బాపట్ల, చినగంజాం ఇన్‌చార్జ్ డీటీ బోరగడ్డ ఓంకార్ కాపు కాసి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో ఒక్కొక్క బస్తా 50 కేజీలు బరువున్న సుమారు 82 బస్తాలు రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని డ్రైవర్ షేక్ నాగూర్ నడుపుతుండగా అతనిని అదుపులోనికి తీసుకొని విచారించగా సుంకర వెంకటరావు అనే వ్యక్తి బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం అందించాడు. పట్టుకున్న వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించడంతో డీటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం. శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజా సేవలో డాక్టర్ అమృతపాణి

● డాక్టర్ వైఎస్సార్ ఉచిత ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కరణం



ఆరోగ్య సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి

చీరాల రూరల్: రాజకీయాలకు అతీతంగా ఉచిత వైద్య సేవలు అందజేయడంలో డాక్టర్ అమృతపాణి ముందంజలో ఉన్నాడని స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ. ఆస్పత్రిలో నూతనంగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ఉచిత సేవలను బుధవారం ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డాక్టర్ అమృతపాణి మంచి మనస్సున్న వ్యక్తని, వైఎస్సార్ సీపీలో కీలకంగా పనిచేస్తూనే మరోవైపు ఎల్లప్పుడూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆర్థికంగా ఉన్నా లేకున్నా వారికి మాత్రం తనవంతు సహాయ సహకారాలు అందిస్తు కొన్ని వేల ఆపరేషన్లు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిని ఎంతో అభివృద్ధి చేశారని, కంటికి సంబంధించిన ఆధునాతన పరికరాలు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ఉచిత సేవలను బాపట్ల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ అమృతపాణి మాట్లాడుతూ చీరాల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే కరణం నడిపారని కొనియాడారు. తన ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ ఉచిత సేవలు పొందటం కోసం ఎమ్మెల్యే కరణం తనకు చక్కని తోడ్పాడునందించారని కొనియాడారు. ఆస్పత్రిలో అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేశామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డాక్టర్స్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి ఇస్తర్ల బాబురావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, దామర్ల శ్రీకృష్ణ, చుండూరు వాసు, దేవరపల్లి కుమార్ బాబు, జాన్ చిరంజీవి, ప్రసాద్, చంద్ర, పేర్లినాని, గోసాల అశోక్, దాసు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనకు బ్రహ్మరథం



నక్కబొక్కలపాడులో పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ, నరసింహారెడ్డి



చెన్నుపల్లిలో ప్రహరీ ప్రారంభిస్తున్న నరసింహారెడ్డి ఎంపీపీ

బల్లికురవ: సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనకు గ్రామాల వారీగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని ఇటీవల జరిగిన సిద్ధం సభలే ఇందుకు నిదర్శనమని అద్దంకి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి నక్కబొక్కలపాడు ఎస్సీ కాలనీలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చెన్నుపల్లి గ్రామంలో రూ. 12 లక్షలతో గ్రామదేవత గంగమ్మ ఆలయం చుట్టూ నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. పల్లెపల్లెకు హనిమిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఆప్యాయంగా పలకరించారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ జగనన్నకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్, లోకేష్ అవాకులు చవాకులు పేలుతున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా కుల,మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రెండోసారి సీఎంగా జగనన్నను చేసుకోవాలన్నారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్, చెన్నుపల్లి సర్పంచ్ ఏల్చూరి శివపార్వతి హరిబాబు, ఎంపీటీసీ తంగిరాల రాహేలు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, మాజీ జెడ్పీటీసీ కె. మాతయ్య, నక్కబొక్కలపాడు మాజీ సర్పంచ్ బండి పుల్లయ్య, స్థానిక నేతలు చల్లగుండ్ల వీరాంజనేయులు, తాతయ్యగారి రామయ్య, జండాజుపల్లి రమేష్, రవి, ఏల్చూరి రవీంద్ర వెంకట్రావు, ఆనంగి అంజయ్య, వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



సెక్టోరియల్ అధికారులకు సూచనలిస్తున్న ఏఈఆర్వో నాసరయ్య

చీరాల టౌన్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణలో సక్రమంగా జరిగేలా సెక్టోరియల్ అధికారులు విధులు నిర్వహించాలని చీరాల నియోజకవర్గ అదనపు ఎన్నికల అధికారి, తహసీల్దార్ కె.నాసరయ్య సూచించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో నియోజకవర్గ పరిధిలో ఎన్నికలకు సెక్టోరియల్ అధికారులుగా నియమించిన బృందాలతో ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏఈఆర్వో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లోకి వస్తుందన్నారు. అన్నీ రాజకీయ పార్టీలు విధిగా ఈసీ ఆదేశాలు పాటించి నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఎన్నికలు, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు విధిగా అనుమతులు పొందాలని తెలిపారు. రాజకీయ పార్టీల సభలు స్కూల్ మైదానాల్లో నిర్వహించకూడదని, దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో రాజకీయపరమైన ప్రచారాలు చేయకూడదన్నారు. ఎన్నికల విధుల కోసం నియమించిన సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పనితీరు, వసతులన్నీ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టోరియల్ అధికారి పరిధిలో సమస్యాత్మక గ్రామాలు, వార్డుల్లోని పరిస్థితులు గుర్తించి నివేదికలు అందించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలు, వార్డులను గుర్తిస్తే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలీసు బందోబస్తు, లైవ్ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరు తమకు కేటాయించిన విధులు సమన్వయంతో పనిచేయడం వలన ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని తెలిపారు. సెక్టోరియల్ అధికారి, పోలీసు సిబ్బంది విధిగా అందుబాటులో ఉండి ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు.

పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, ఎంఎంసీ బృందాలు, నిఘా బృందాలన్నీ అప్రమత్తంగా పనిచేయాలన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు చేసిన వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ఎంపీడీవో శోభారాణి, మున్సిపల్ డీఈ ఐసయ్య, పీఆర్ డీఈ శేషయ్య, డ్రైనేజీ డీఈ సుబ్బారావు, ఏడీఏ ఎ్రప్రాయం, హౌసింగ్ డీఈ గోవిందరెడ్డి, ఎస్సైలు శివకుమార్, సురేష్ ఉన్నారు.

అన్నదాతల సంక్షేమమే లక్ష్యం



ఉచిత విద్యుత్‌పై రైతులకు సూచనలందిస్తున్న ఏడీఈ శ్రీనివాసరావు

చీరాల టౌన్: రాష్ట్రంలో ఉన్న అన్నదాతల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ బృహత్తర పథకాలు అందించడంతో పాటు ఉచిత విద్యుత్‌ను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండలంలోని ఈపురుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులకు ఉచిత విద్యుత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ అన్నదాత సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే 9 గంటల ఉచిత విద్యుత్‌ను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందిస్తామన్నారు. దీనిపై ఆర్‌బీకే చైర్మన్ రమణా రెడ్డి మాట్లాడుతూ రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ గొప్ప పథకమని రైతుల తరఫున సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఉచిత విద్యుత్‌ను రైతులకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఇస్తే రైతులకు పంటల సాగుకు ఇబ్బంది ఉండదన్నారు. ఉచిత విద్యుత్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ ఎ.పద్మిని, రూరల్ ఏఈ బ్రహ్మయ్య, మండల ఏవో సుమతి, రైతులు పాల్గొన్నారు.

బహుజన భేరి విజయవంతం చేయాలి

చీరాల రూరల్: బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 15న నిర్వహించే బహుజన భేరి విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటి మార్క్, అధ్యక్షుడు గొర్రెపాటి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతి నిర్వహించే ఈ కార్యక్రమానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి, జాతీయ కోఆర్డినేటర్ ఆకాష్ ఆనంద్, రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతం, రాష్ట్ర అధ్యక్షుడు బి. పరంజ్యోతిలు హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, బహుజన వాదులు, పూలే, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ప్రశాంతమైన ఎన్నికలకు కృషి



ఇంకొల్లులో కవాతు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

ఇంకొల్లు (చినగంజాం): స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తున్నట్లు ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్ఐ మల్లికార్జునరావు అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బుధవారం ఇంకొల్లులో పోలీసులు సీఐ బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. 13 మంది బీఎస్ఎఫ్ జవాన్‌లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇంకొల్లు పట్టణంలో కవాతు నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలను పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు తీవ్ర గాయాలు

జె.పంగులూరు: గుర్తు తెలియని వాహనం ఢీ కొని మాజీ సర్పంచ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని నార్నెవారిపాలెం జాతీయ రహదారి ఫ్లెఓవర్‌పై బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాలు ప్రకారం.. మార్టూరు మండలం తాటివారిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ వజ్జా వీరాంజనేయులు ముప్పవరం నుంచి మార్టూరు తన బులెట్ వాహనంపై జాతీయ రహదారిపై బయలు దేరాడు. నార్నేవారిపాలెం ఫ్లైఓవర్‌పై వెళుతుండగా వెనక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో బులెట్‌పై నుంచి కింద పడిన వీరాంజనేయులకి తీవ్ర గాయాలయ్యాయి. చిలకలూరిపేట తరలించారు.

పకడ్బందీగా సర్వే పూర్తి చేయండి



బల్లికురవలో సర్వేపై అవగాహన కల్పిస్తున్న పరిశ్రమల శాఖ అధికారి

బల్లికురవ: ప్రభుత్వం నకిలీ పరిశ్రమలకు చెక్ పెట్టి అధీకృత పరిశ్రమలకు చేయూత నిచ్చేందుకు యంఎస్‌యంఈ సర్వే చేపట్టిందని బాపట్ల జిల్లా పరిశ్రమ శాఖ అధికారి టి. ఉమా శంకర్ అన్నారు. బుధవారం బల్లికురవలో యంఎస్‌యంఈ సర్వేతో పాటు యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు ఆదిత్య గ్రానైట్‌లో సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు అవగాహన కల్పించారు. బల్లికురవ మండలంలో సుమారు 2500 వరకు పరిశ్రమలున్నాయని ఈ పరిశ్రమల అన్నింటికీ వద్దకు వెళ్లి యజమాని ఆధార్, పాన్‌కార్డు, జీఎస్టీ, వర్క్ ఐడీ, లైసెన్స్, పొల్యూషన్, కార్మికుల వివరాలు టర్నోవర్‌ను సర్వే ద్వారా యాప్‌లో పొందు పరచాలన్నారు. దీని వలన నకిలీ పరిశ్రమలకు చెక్ పెట్టటంతోపాటు అధీకృత పరిశ్రమలకు ప్రభుత్వం భవిష్యత్‌లో చేయూతనిస్తుందని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సర్వేను వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఉమా శంకర్ ఆదేశించారు.

మంచితనానికి మారుపేరు మాదిగలు

● మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో సమన్వయకర్త కరణం వెంకటేష్



మాట్లాడుతున్న సమన్వయకర్త కరణం వెంకటేష్

చీరాల: మాదిగలు మంచితనానికి మారుపేరు వంటి వారని మాదిగలంతా ఐక్యంగా ఉండి, మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ పిలుపునిచ్చారు. బాబూ జగజ్జీవన్‌రాం సేవా సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మాదిగల ఆత్మీయ సమావేశాన్ని ఐక్యనగర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి చీరాల సమన్వయకర్త కరణం వెంకటేష్‌తో పాటు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మాదిగ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా భావించేవారని, 2019 ఎన్నికల సమయంలో, ఆ తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాదిగల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేశారన్నారు. మాదిగలంతా ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి సంక్షేమ పథకాలు అర్హతే ప్రామాణికంగా అందిస్తున్న సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శిఖ సురేష్, దుడ్డు శేషగిరిరావు, మాదిగ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న యడం బాలాజీ

యద్దనపూడి: అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది నిరుపేదల పాలిట సీఎం సహాయ నిధి ఒక వరమని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. బుధవారం మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన బొల్లా జక్రయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేయించుకోగా అతనికి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.2.20 లక్షల మంజూరైంది. ఈ చెక్కును బాధితుడు జక్రయ్యకు యడం బాలాజీ అందజేశారు. ఈ సందర్భంగా యడం బాలాజీ మాట్లాడుతూ వైద్యరంగానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని 1000 దాటిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే వెసులుబాటు కల్పించారన్నారు. ఆరోగ్యశ్రీ లబ్ధి చేకూరని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 7 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందజేయటం జరిగిందన్నారు. సర్పంచ్ మేకా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా పార్టీ ప్రతిష్ట పెంచాలి

పర్చూరు (చినగంజాం): సోషల్ మీడియా అందజేసే సమాచారం పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా ఉండాలే తప్ప ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉండకూడదని పర్చూరు నియోజక వర్గ సమన్వయ కర్త యడం బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేవిధంగా సోషల్ మీడియా తమ విధులను నిర్వహించాలని, వ్యక్తిగత దూషణలకు పాల్పడవద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనమందించే సమాచారం ల్లోకి తీసుకొని వెళ్ళాలని సూచించారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని వాటిని తాను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సభ్యులంతా నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని అందుకు తన సహకారం ఉంటుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి సోషల్ మీడియా పూర్తి సహకారం అందించి సీఎంగా జగన్‌మోహనరెడ్డిని తిరిగి చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. నియోజక వర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసేందుకు సోషల్ మీడియా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజక వర్గ పరిధిలోని సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమన్వయకర్త యడం బాలాజీ

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

పర్చూరు (చినగంజాం): పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వీరన్న పాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి అడ్డగడ సుబ్బారావు ఉన్నత పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. బుధవారం ఆయా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలో రాణించాలని, మంచి విజయాలు సాధించాలని కోరారు. పరీక్ష సామగ్రి సమకూర్చిన నర్రా వెంకటేశ్వరరావు, లక్ష్మీ సుధ దంపతులకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల హెచ్ఎంలు కె. శ్రీనివాసరావు, శేషగిరిరావు, క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోమటి అంజనేయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మహేష్ రెడ్డి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలని సంతమాగులూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కై పు మహేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సజ్జాపురం, కొప్పరం గ్రామాల్లో మేము సిద్ధం, మాబూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బూత్ కమిటీ సభ్యులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.